W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

3-11-2025





## రైతన్నకు ఊరట!

- సాదా బైనామాలపై చట్టబద్ధతకు దారి సుగమం
- హైకోర్టు ఆదేశాలతో అడ్డంకులు తొలగింపు.
- 80 వేల పాత దరఖాస్తుల పరిష్కారానికి మార్గం.
- రెవెన్యూ వ్యవస్థలో నూతన సంస్కరణలు

02

కాంగ్రెస్

## నీచ సంస్కృతి బట్టబయలు



06

మణుగూరు ఘటన ద్వారా కాంగ్రెస్ పార్టీ మళ్లీ గుండా రాజకీయాలను ను గుర్తు చేసిందని, తెలంగాణ రాజకీయాలను ఇరవై ఏళ్ళు వెనక్కి నెట్టిందని బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్సీ తాతా మధు మండిపడ్డారు. మణుగూరు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడులు తీవ్ర రాజకీయ ఉద్రిక్తతకు దారి తీసాయి.



04

## రాష్ట్ర, జాతీయ కబడ్డీ పోటీలకు ఏర్పాట్లు చేయాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏడూళ్ళ బయ్యా రం జడ్పీహెచ్ఎస్ పారశాలలో జరగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించాచారు.





## బిఆర్ఎస్ కార్యాలయంపై

# కాంగ్రెస్ దండయాత్ర!

## ఫ్లెక్సీలు చింపి.. ఫర్నీచర్ దగ్ధం చేసి..

- పార్టీ కార్యాలయం తిరిగి హస్తగతం.. మణుగూరులో ఉద్రిక్తత...
- భారీగా మోహరించిన పోలీస్ బలగాలు..
- డీఎస్పీ రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో లా అండ్ ఆర్డర్ కట్టుదిట్టం
- చట్టబద్ధంగా రండి.. దాడులేంట
- రేగా ఫైర్ .. ఖండించిన కేటీఆర్.. రేగాకు ఫోన్

03

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ కేంద్రం మణుగూరులో ఆదివారం కాంగ్రెస్, బిఆర్ఎస్ శ్రేణుల మధ్య ఘర్షణాత్మక పరిస్థితి నెలకొంది. సుమారు ఏడు సంవత్సరాలుగా బిఆర్ఎస్ (మాజీ టిఆర్ఎస్) ఆధీనంలో ఉన్న పార్టీ కార్యాలయాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు మళ్లీ స్వాధీనం చేసుకున్నారు. నాటి ఎమ్మెల్యే రేగా కాంతారావు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆక్రమించి తెలంగాణ భవన్ గా మార్చిన ఘటనకు ఇది ప్రతిస్పందనగా మారింది. ఆదివారం ఉదయం వందలాది కాంగ్రెస్ కార్యకర్తలు ప్రదర్శనగా తెలంగాణ భవన్ వైపు కదం తొక్కారు. కార్యాలయంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు ప్రతిఘటించడంతో స్వల్ప ఘర్షణ జరిగింది. ఇరువురికి స్వల్ప గాయాలయ్యాయి.

మణుగూరు, మహా




## చట్టబద్ధంగా ఎదుర్కొంటాం

### మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడిని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు తీవ్రంగా ఖండించారు. ఆదివారం సాయంత్రం టిడిపి సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆయన నేతృత్వంలో బిఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు.

05





# రైతన్నకు ఊరట!

## సాదా బైనామాలపై చట్టబద్ధతకు దారి సుగమం

- హైకోర్టు ఆదేశాలతో అడ్డంకులు తొలగింపు
- 80 వేల పాత దరఖాస్తుల పరిష్కారానికి మార్గం
- రెవెన్యూ వ్యవస్థలో నూతన సంస్కరణలు
- నోటీసులు సిద్ధం చేస్తున్న రెవిన్యూ యంత్రాంగం

భూమి... రైతు జీవనాధారం, కుటుంబ భరోసా, పుట్టుకనుంచి మరణం వరకూ అనుబంధమైన ఆస్తి. కానీ గత దశాబ్ద కాలంగా తెలంగాణ గ్రామాల్లో వేలాది మంది రైతులు తమ చేతితో కొన్న భూమిపై హక్కు నిరూపించుకోలేక వేదనపడ్డారు. బాండ్ పేపర్లపై, తెల్ల కాగితాలపై జరిగిన క్రయవిక్రయాలు, ప్రభుత్వ పట్టాదారుల జాబితాల్లో పేర్లు లేకపోవడంతో సాదాబైనామాల వ్యవహారం రైతుల జీవితంలో ఒక శాపంలా మారింది. "మనమూ యజమానులమే" అని చెప్పుకునే హక్కు లేకుండా కోర్టుల చుట్టూ తిరుగుతూ ఉన్న వారిలో మళ్లీ ఆశలు చిగురించాయి. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు రద్దు కావడంతో సాదాబైనామాల క్రమబద్ధీకరణకు మార్గం సుగమమైంది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన కొత్త ఆదేశాలు రైతుల ఏళ్లనాటి నిరీక్షణకు తెరదిస్తున్నాయి.

ఖమ్మం బ్యూరో, మహా



### చిన్న రైతులకు పెద్ద ఊరట

వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ ధరలు పెరిగిపోవడంతో చిన్న రైతులు సాదా బైనామా మార్గాన్నే ఆశ్రయించారు. చాలామంది అప్పులు తీసుకొని కొనుగోలు చేసిన భూములను తమ పేర్లకు మార్చుకోలేక నిస్సహాయంగా ఉన్నారు. ప్రభుత్వం కొత్త చట్టంతో వీరికి పట్టాలు జారీ చేయాలన్న నిర్ణయం ప్రకటించడంతో ఈ వర్గాల్లో హర్షం నెలకొంది.

### న్యాయపరమైన అడ్డంకులు తొలగింపులి

ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సుమారు 80 వేల సాదాబైనామా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. 2020లో బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జీవోకు వ్యతిరేకంగా కోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన తరువాత ఈ దరఖాస్తులు నిలిచిపోయాయి. తాజాగా ఆ ఉత్తర్వులు రద్దయి, ప్రభుత్వం మరోసారి స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసింది. దీంతో భూమి హక్కుల నిర్ధారణ, పట్టాదారు పాస్‌బుక్లలో పేర్లు నమోదు చేసే ప్రక్రియకు గ్రీన్‌సిగ్నల్ లభించింది.

### తెల్లకాగితాల భయం..బాండ్‌పేపర్ల భరోసా

గ్రామీణ ప్రాంతాల్లో గతంలో ఎక్కువగా తెల్లకాగితాలు, బాండ్‌పేపర్లపై భూమి కొనుగోలు ఒప్పందాలు జరిగేవి. పేద రైతులు రిజిస్ట్రేషన్ ఖర్చు మోయలేక ఈ మార్గం ఎంచుకున్నారు. కానీ తరువాత అమ్మిన వారి పేర్లే పట్టాదారు పుస్తకాల్లో ఉండటంతో వివాదాలు మొదలయ్యాయి. ఒకే భూమిపై రెండు వర్గాలు హక్కు కోరడం వల్ల గ్రామాల్లో తగాదాలు, కోర్టు కేసులు విరివిగా పెరిగాయి. ఈ నేపథ్యంలో 2016లో ప్రభుత్వం ప్రత్యేక దరఖాస్తు అవకాశాన్ని కల్పించింది. అయితే సక్రమంగా పరిష్కారం కానందున రైతులు ఎదురుచూపుల్లోనే మిగిలారు.

### 2020 దరఖాస్తులపై ఆశలు

2020 అక్టోబర్ 12 నుండి నవంబర్ 10 వరకు ప్రభుత్వం మీ సేవా కేంద్రాల ద్వారా సాదా బైనామా దరఖాస్తులు స్వీకరించింది. కానీ కోర్టు ఉత్తర్వులతో ఆ ప్రక్రియ నిలిచిపోయింది. ఇప్పుడు ఆ ఉత్తర్వులు రద్దు కావడంతో ఆ దరఖాస్తులు తిరిగి పరిష్కార దిశగా సాగనున్నాయి. రెవెన్యూ అధికారులు ప్రస్తుతానికి కొత్త దరఖాస్తులు స్వీకరించకుండా, ముందుగా పాత దరఖాస్తులనే పరిష్కరించనున్నట్లు తెలిపారు.

### ధరణి వెళ్లి.. భూభారతి వచ్చింది

కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి వ్యవస్థను రద్దు చేసి, దాని స్థానంలో భూభారతి కార్యక్రమం ప్రవేశపెట్టింది. కొత్తగా ప్రతిపాదించిన రెవెన్యూ చట్టం 2024లో సాదా బైనామాలకు చట్టబద్ధత కల్పించే అంశం స్పష్టంగా చేర్చడం రైతులకు మేలుకలిగిస్తోంది. గతంలో దరఖాస్తు చేసినవారు ఇప్పుడు లబ్ధిదారులుగా మారే అవకాశం ఉంది. ఈ చట్టం భూ వివాదాలకు ముగింపు పలకడంతో పాటు భూసంబంధిత రికార్డులను సక్రమంగా డిజిటలైజ్ చేయడానికీ మార్గం చూపనుంది.

### రైతు హక్కుకు చట్టబద్ధ హామీ

రైతు చెమటతో కొన్న భూమి అతని పేరుతో ప్రభుత్వ రికార్డుల్లో ఉండాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్లడం రైతాంగానికి నూతన ఉత్సాహాన్ని ఇస్తోంది. ఒకప్పుడు రికార్డుల్లో లేని భూములు ఇప్పుడు లెగల్‌గా రైతుల పేర్లకు మారే దిశగా అడుగులు పడుతున్నాయి. సాదా బైనామాల సమస్య తెలంగాణ రైతు జీవితంలో నలభై ఏళ్ల చరిత్ర కలిగి ఉంది. బీఆర్ఎస్ పాలనలో పరిష్కారం దొరకకపోయినా, ప్రస్తుత ప్రభుత్వం న్యాయపరమైన అడ్డంకులను తొలగించి చట్టబద్ధత దిశగా ముందడుగు వేసింది. భూభారతి చట్టం ద్వారా "భూమి రైతు హక్కు" అన్న నినాదం మళ్లీ బలంగా వినిపిస్తోంది. ఇక రైతు చేతిలో పట్టా పుస్తకం, మనసులో నిశ్చింత అనే స్థితి రావాలంటే ఈ సదుద్దేశ్య నిర్ణయాలు సమర్థవంతంగా అమలుకావడం ముఖ్యం.

# బిఆర్ఎస్ కార్యాలయంపై దాడి



## ప్రజాస్వామ్యానికి మచ్చ - మెచ్చా


ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు హెచ్చరించారు. ప్రజల ఆశీర్వాదంతో ఎదిగిన బిఆర్ఎస్ నాయకులను హింసతో అణగదొక్కాలనే ప్రయత్నం చేసే వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. రాజకీయ వైరం పేరుతో పార్టీ కార్యాలయాలపై దాడులు చేయడం ప్రజాస్వామ్య పునాదులపై దెబ్బతీసే పని అని, అలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి మచ్చగా నిలుస్తాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ మార్గాన్ని కొనసాగిస్తే ప్రజల తీర్పు తప్పదని మెచ్చా నాగేశ్వరరావు గట్టిగా హెచ్చరించారు.

- తీవ్రంగా ఖండించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు
- మణుగూరు మండలంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకుల దాడి
- ప్రజల పక్షాన నిలబడిన నేతలపై దుష్ప్రచారంతో దాడి చేయడం ప్రజాస్వామ్యానికి మచ్చ
- హింసాత్మక చర్యలకు పాల్పడిన వారికేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్

**అశ్వారావుపేట, మహా:** మణుగూరు మండలంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు రేగా కాంతారావు ప్రజల సమస్యలపై, ప్రభుత్వ వైఫల్యాలపై గళం వినిపిస్తుంటే, తట్టుకోలేక కాంగ్రెస్ గుండాలు కార్యాలయంపై దాడికి పాల్పడ్డారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశాంతంగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను అస్థిరత వైపు నెట్టే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తున్నదని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో గత పది సంవత్సరాల్లో కనిపించని నీచ రాజకీయాలు, భయపెట్టే వాతావరణం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కేవలం రెండేళ్లలోనే నెలకొల్పిందని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ భిన్నాభిప్రాయాలు సహజమని, వాటిని హింసతో అణచివేయడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ దాడి సమయంలో బిఆర్ఎస్ కార్యకర్తలు లేదా నాయకులు అక్కడ ఉన్నట్లయితే రక్తపాతం తప్పేదే కాదు అని మెచ్చా నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో పాల్గొన్న వారిని వెంటనే అరెస్ట్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.









# బిఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ దండయాత్ర..!

- వందల మంది శ్రేణుల ఉద్ధృత ఆందోళన..
- ఫర్నిచర్ దగ్ధం..
- జెండాలు, రంగులతో కాంగ్రెస్ హవా..
- పార్టీ కార్యాలయం తిరిగి హస్తగతం..
- మణుగూరులో ఉద్రిక్తత...
- భారీగా మోహరించిన పోలీస్ బలగాలు..
- డీఎస్పీ రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో లా అండ్ ఆర్డర్ కట్టుదిట్టం




**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ కేంద్రం మణుగూరులో ఆదివారం కాంగ్రెస్, బిఆర్ఎస్ శ్రేణుల మధ్య ఘర్షణాత్మక పరిస్థితి నెలకొంది. సుమారు ఏడు సంవత్సరాలుగా బిఆర్ఎస్ (మాజీ టిఆర్ఎస్) ఆధీనంలో ఉన్న పార్టీ కార్యాలయాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు మళ్లీ స్వాధీనం చేసుకున్నారు. నాటి ఎమ్మెల్యే రేగా కాంతారావు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆక్రమించి తెలంగాణ భవన్ గా మార్చిన ఘటనకు ఇది ప్రతిస్పందనగా మారింది. ఆదివారం ఉదయం వందలాది కాంగ్రెస్ కార్యకర్తలు ప్రదర్శనగా తెలంగాణ భవన్ వైపు కదం తొక్కారు. కార్యాలయంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు ప్రతిఘటించడంతో స్వల్ప ఘర్షణ జరిగింది. ఇరువురికి స్వల్ప గాయాలయ్యాయి. అనంతరం ఆగ్రహంతో ఉవ్వెత్తున లేచిన కాంగ్రెస్ శ్రేణులు కార్యాలయ ఫర్నిచర్‌ను బయటకు విసిరి దగ్ధం చేశారు. తర్వాత బోర్డుకు రంగులు వేసి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం అనే ఫ్లెక్సీ కట్టి, జెండాలు ఎగురవేశారు. జై కాంగ్రెస్ నినాదాలతో టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. మొదట కేవలం ప్రదర్శన అనుకున్న పోలీసులు పరిస్థితి ఒక్కసారిగా వేడెక్కడంతో దిగ్భ్రాంతికి గురయ్యారు. ఫర్నిచర్ తగలబెట్టడం, ఆందోళన తీవ్రరూపం దాల్చడం నేపథ్యంలో డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీఐ నాగబాబు దళాలతో అక్కడికి చేరుకున్నారు. కాంగ్రెస్ శ్రేణులను శాంతింపజేయడానికి ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో అదనపు బలగాలను పిలిపించారు. అశ్వాపురం, ఏడూళ్ళ బయ్యారం సిఐ, ఎస్ఐల తో పాటు కొత్తగూడెం నుంచి పోలీసు బలగాలు తరలివచ్చి పరిసర ప్రాంతాల్లో మోహరించారు. రెండు వర్గాల మధ్య మళ్లీ ఘర్షణ తలెత్తకుండా పోలీసులు రోప్‌తో విభజన సృష్టించి ముందస్తు చర్యలు తీసుకున్నారు.

# రాష్ట్రంలో అసమర్ధత ప్రభుత్వం పాలన సాగిస్తుంది



**నేలకొండపల్లి, మహా:** రాష్ట్రంలో అసమర్ధత ప్రభుత్వం పాలన సాగిస్తుందని బీజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు పేర్కొన్నారు. మండలం లోని రాజారాంపేట, జైరవునిపల్లి తదితర గ్రామాలలో తుపాన్ కు దెబ్బతిన్న పంటలను ఆదివారం పరిశీలించారు. రైతులను సాగు వివరాలు.... పెట్టుబడులు... నష్టం తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతుల ఇబ్బందులను, తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.... తుపాన్ కారణంగా దెబ్బతిన్న పంటలను – పట్టించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మంత్రుల మధ్య సమన్వయం లేదని అన్నారు. దీని వలన పాలన అసవ్యసంగా మారిందని అన్నారు. సీఎం రేవంత్రెడ్డి కి పాకిస్తాన్ దేశం పై ఉన్న ప్రేమ రైతుల పట్ల లేదన్నారు. దెబ్బతిన్న పంటలను అధికారులు క్షేత్ర స్థాయిలోకి రాకుండా కాకి లెక్కలు నష్టం అంచనా వేస్తున్నారని మండిపడ్డారు. పెద్ద ఎత్తున నష్టం జరిగితే కేవలం అన్ని పంటలు కలిపి 62 వేల ఎకరాల మాత్రమే నష్టం జరిగిందని అధికారులు నివేదికలు తయారు చేయటం సరికాదని అన్నారు. జిల్లాలో దాదాపు 90 వేల ఎకరాలలో నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు. భీమా అమలు చేయకపోవటం వలన రైతులకు తీరని నష్టం జరుగుతుందని అన్నారు. రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడ అమలు చేయటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పెద్దలకు కమీషన్ పై ఉన్న ప్రేమ రైతుల పై చూపటం లేదని అన్నారు. ఎకరానికి రూ. 25 వేల వరకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఓటు బ్యాంక్ రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తడిసిన ధాన్యం ను ఎలాంటి కొర్రిలు . లేకుండా కొనుగోలు చేయాలని కోరారు. కేంద్రం కొనుగోలు చేయాలని చెబుతున్నా... రాష్ట్రం కొనుగోలు చేయలేని స్థితిలో ఉందని ఆరోపించారు. రైతులకు ఇవ్వాల్సిన బోనస్ వెంటనే అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రవి రాథోడ్, సుబ్బారావు, మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, కళ్యాణం నాగేశ్వరరావు, మల్లేల గోవిందరావు. బాజా రామకృష్ణ, కందరబోయిన వెంకటరమణ, సయ్యద్ మెహినుద్దీన్, కందరబోయిన గోపి. కొండా హర్షవర్ధన్, తంగెళ్ల సతీష్, బాణోత్ శ్రీనివాసరావు తదితరలు ఉ పాల్గొన్నారు.



## 26న మాదిగ వనభోజనాల పండగ

### జయప్రదం చేసి ఐక్యతను చాటాలని పిలుపు

**కొత్తగూడెం రూరల్, మహా:** ఈనెల 26వ తేదీన భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాదిగ వనభోజనాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాదిగ సోదరులు విజ్ఞప్తి చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్దకు ఆదివారం యువకులు విద్యార్థులు కళాకారులు ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలివచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మాదిగ వనభోజనాల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా గూడెల్లి యాకయ్య, మంద వెంకటేశ్వర్లు, చదలవాడ సూరిలు మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాదిగ వనభోజనాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ వనభోజన కార్యక్రమానికి కొత్తగూడెం నియోజకవర్గంలోని ప్రతి పల్లె నుంచి యువకులు, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, ప్రతి కుటుంబం కూడా తరలివచ్చి విజయవంతం చేసి ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోదుగు జోగారావు, వేల్పుల భాస్కర్, వానపాకుల రాంబాబు, ఉలవులపూడి జానకిరామ్, గుండేటి వెంకట్, రాములు పుల్లూరి కుమార్, దూడపాక శివ ప్రసాద్, కత్తి బాలకృష్ణ, కొప్పుల రమేష్, కేశపాక వెంకటేశ్వర్లు, తోకల వెంకటేశ్వర్లు, బొట్ల శ్రీను, గణిపాక సుధాకర్, ఐలపొంగు సురేష్, మొగిలిపాక మురళీకృష్ణ, ప్రవీణ్, ఇనపనూరి రమేష్, కుంపటి నాగరాజ్, చదలవాడ సామిల్, కాకటి బాబు, ఓదెల శంకర్, కందే చంద్రకుమార్, కోతర్ల యశ్వంత్ కుమార్, డేవిడ్, చదలవాడ రాము, ముస్కూరి ప్రభు, చుట్టుగుళ్ళ రాంబాబు, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యాలయం ధ్వంసం



**అశ్వారావుపేట, మహా :** మణుగూరు మండలంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కొందరు కాంగ్రెస్ నాయకులు ధ్వంసం చేసిన ఘటనపై నిరసన తెలపడానికి మణుగూరు బయల్దేరిన అశ్వారావుపేట మండల బిఆర్ఎస్ నాయకులను పోలీసులు శాంతి పరిరక్షణ చర్యల భాగంగా ముందుగానే అడ్డుకొని అరెస్ట్ చేశారు. నిరసన కార్యక్రమానికి బయల్దేరిన నాయకులను అడ్డుకోవడం పట్ల బిఆర్ఎస్ నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలు ప్రశాంతంగా నిరసన తెలియజేయాలనే ఉద్దేశ్యంతో బయల్దేరినా, పోలీసులు ముందుగానే ఆపి స్టేషన్‌కు తరలించడాన్ని మండల నాయకులు ఖండించారు. రేగ కాంతారావు లేని సమయాన్ని సద్వినియోగం చేసుకొని పక్కా ప్రణాళికతో మణుగూరులోని బిఆర్ఎస్ కార్యాలయాన్ని ధ్వంసం చేశారని మండల నాయకులు తెలిపారు. ఈ ఘటనకు పాల్పడ్డ వారిని వెంటనే అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, నియోజకవర్గ నాయకులు యూఎస్. ప్రకాశ్ రావు, టౌన్ పార్టీ అధ్యక్షుడు సత్యవరపు సంపూర్ణ, దగ్గుమల్ల నరేంద్ర, నక్కా రాంబాబు, తాళం సూరి, ఆరేపల్లి గోవింద్, నందికోల వెంకన్న, సోమని రమేష్, అనుమాస చరణ్, బోనసీ కార్తీక్ తదితరులు అరెస్టు అయినట్లు సమాచారం.

## దాడులు పిరికిపందల చర్య: మాజీ ఎమ్మెల్యే రేగా

**మణుగూరు, మహా:** మణుగూరు పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయం పై దాడి చేసి పార్టీ కార్యకర్తలను గాయపరచడం పిరికిపందల చర్య అని మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఆదివారం కాంగ్రెస్ శ్రేణులు తెలంగాణ భవన్ పై దాడి చేసి స్వాధీనం చేసుకున్న సంఘటనపై మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు సోషల్ మీడియా వేదికగా స్పందించారు. కాంగ్రెస్ శ్రేణులు చేసిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఎవరు లేని సమయంలో దాడులకు పాడ్పడటం సిగ్గుచేటు అన్నారు. రాబోయే రోజులు బిఆర్ఎస్ పార్టీ దేనిని ఎవరు ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. పార్టీ శ్రేణులు కార్యకర్తలు సంయమనం పాటించాలన్నారు. ఇక్కడ ఎవరు గాజులు వేసుకొని కూర్చోలేదని కామెంట్ చూపిస్తామని హెచ్చరించారు.

# రాష్ట్ర, జాతీయ కబడ్డీ పోటీలకు ఏర్పాట్లు చేయాలి

- ఇ బయ్యారం జెడ్పీహెచ్ఎస్‌లో రాష్ట్ర స్థాయి పోటీలు..
- జనవరిలో జాతీయ స్థాయి కబడ్డీ టోర్నీ..
- ప్రాంగణం, వసతి, భద్రత, సదుపాయాలపై సూచనలు..
- భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**మణుగూరు/ పినపాక, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో జరగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. నవంబర్ 8, 9, 10 తేదీల్లో రాష్ట్రస్థాయి బాలబాలికల అండర్-17 కబడ్డీ పోటీలు, జనవరి నెలలో జరగబోయే జాతీయ స్థాయి బాలుర కబడ్డీ పోటీలకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ ఆదివారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కబడ్డీ కోర్టుల స్థలాలు, వసతి, భద్రతా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలు, విద్యుత్, నీటి సరఫరా వంటి అంశాలపై అధికారులతో సమీక్ష జరిపారు. ఈ పోటీలు రాష్ట్ర గౌరవాన్ని ప్రతిబింబించేలా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతిష్ఠకు తగ్గట్టుగా అత్యుత్తమ ప్రమాణాలతో నిర్వహించాలని సూచించారు.

**సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలి..**

దేశవ్యాప్తంగా క్రీడాకారులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశమున్నందున సదుపాయాల విషయంలో ఎటువంటి లోపాలు లేకుండా సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మొత్తం నాలుగు కబడ్డీ కోర్టులను ఏర్పాటు చేసి, వీక్షకుల రాకపోకలకు ఆటంకం లేకుండా ట్రాఫిక్ కంట్రోల్ దృష్ట్యా



తగిన దూరంలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రహరీ గోడను తాత్కాలికంగా తొలగించి పక్కన ఉన్న అటవీ శాఖ నర్సరీ ప్రదేశాన్ని వినియోగించి స్థలం విస్తరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కోర్టుల గ్రౌండింగ్ కోసం అవసరమైన గ్రావెల్‌ను తక్షణమే సమకూర్చి పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు.

**ప్రతి శాఖ సమన్వయంతో ఏర్పాట్లు..**

**విద్యుత్, నీటి సరఫరా, శానిటేషన్, ఆరోగ్య శిబిరం, ఫస్ట్ ఎయిడ్ సదుపాయాలు, పార్కింగ్ స్థలాలు, వాహనాల రాకపోకల నియంత్రణ, భద్రతా సిబ్బంది నియామకం వంటి అంశాలపై అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా యువజన సర్వీసులు, క్రీడా శాఖ, విద్యాశాఖ, పోలీసు శాఖ, పంచాయతీ రాజ్, విద్యుత్, అటవీ మరియు ఆరోగ్య శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఏఈ, పంచాయతీ రాజ్, విద్యా, క్రీడా, ఆరోగ్య, అటవీ శాఖల అధికారులు పాల్గొన్నారు.**

## వన భోజనాల సందడి!

**నేలకొండపల్లి, మహా:** మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం వనభోజనాల సందడి నెలకొంది. మండలం లోని మంగాపురం, చిన్నతండా లో గిరిజనులు వనాలకు వెళ్లి ఆటా, పాటలతో సందడి చేశారు. గిరిజనుల అంతా సహపంక్తి భోజనాలు చేశారు. ప్రజలు, జీవాలు మంచిగా ఉండాలని... పాడి పంటలు బాగుండాలని... ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, సోసైటీ చైర్మన్ బాలాజీ, మాజీ సర్పంచ్ భూక్యా సుధాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సీత్యానాయక్, గొబ్రియా నాయక్, ఆశోక్ణి, వసంత్ కుమార్.లక్ష్మణుడు తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరులో 144 సెక్షన్

**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలోని బిఆర్ఎస్ తెలంగాణ భవన్ ను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆదివారం స్వాధీనం చేసుకున్న సందర్భంగా ఉద్రిక్తత నెలకొన్న విషయం తెలిసింది. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే రేగా ఆదేశాల మేరకు సంఘటన స్థలం వద్ద టిఆర్ఎస్ శ్రేణులు చేరుకొని ఆందోళన నిర్వహించారు. ఇదిలా ఉండగా టిఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహిస్తున్నట్లుగా సోషల్ మీడియా వేదికగా రేగా కాంతారావు వాట్సాప్ గ్రూపులో మెసేజ్లు పోస్ట్ చేశారు. జిల్లావ్యాప్తంగా టిఆర్ఎస్ శ్రేణులు సమావేశానికి హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో మణుగూరు పట్టణంలో ఇరువర్గాల మధ్య గొడవలు జరిగే అవకాశం ఉన్నందున ముందస్తుగానే ప్రత్యేక పోలీస్ బలగాలను మోహరించారు. నియోజకవర్గంలోనే ఆయా పోలీస్ స్టేషన్లో అధికారులను, సిబ్బందిని రప్పించారు. ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు సంఘటనకు సంబంధించిన సమాచారాన్ని అందిస్తూ 144 సెక్షన్ అమలు చేయాలని మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి ఉన్నతాధికారులను కోరారు. ఈ క్రమంలోనే మణుగూరులో 144 సెక్షన్ అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తాం

**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడిని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు తీవ్రంగా ఖండించారు. ఆదివారం సాయంత్రం టిడిపి సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆయన నేతృత్వంలో బిఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని మేము గౌరవిస్తామని, అధికారాన్ని అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ రౌడీ మూకలు చేసిన దాడి పిరికిపందల చర్య అని మండిపడ్డారు. పార్టీ శ్రేణులు తనను నమ్మాలని, ఎట్టి పరిస్థితుల్లో అప్రజాస్వామిక చర్యలకు పాల్పడకూడదని, సంయమనం పాటించాలని ఆయన సూచించారు. చట్టబద్ధంగా ఈ విషయాన్ని తేల్చుకుంటామని రేగా స్పష్టం చేశారు.



**నాకంటే మొనగాడే లేడు: రేగా సవాల్..**

కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడిపై రేగా మరింత తీవ్రంగా స్పందించారు. ఇలాంటి దాడులు చేయాలంటే నాకన్నా మొనగాడే లేడు. నాకు పది దెబ్బలు కొట్టే సత్తా ఉందంటూ ఇలాంటి చర్యలకు భయపడను అని ఆయన ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముద్దంగుల కృష్ణ, శ్రీనివాసరావు, సృజన్ లపై కాంగ్రెస్ శ్రేణులు దాడి చేసి గాయపరచడం దారుణమని అన్నారు. ఈ ఘటనకు సంబంధించిన అన్ని వివరాలను న్యాయవాదులతో చర్చించి తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**జిల్లాకు నిధులు తీసుకురావడంలో కాంగ్రెస్ విఫలం..**

జిల్లాలో నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఒక సిపిఐ ఎమ్మెల్యే, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి కనిపించడం లేదని రేగా ఎద్దేవా చేశారు. వారికి ధైర్యం ఉంటే డిఎంఎఫ్ నిధులు ఎక్కడికి తరలి వెళ్లాయో చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లాకు వచ్చే నిధులను తెచ్చి రోడ్లు బాగు చేయమని డిమాండ్ చేస్తున్నామన్నారు.

**పార్టీ శ్రేణులకు అండగా ఉంటా..**

ఈ ఘటనలో గాయపడిన బిఆర్ఎస్ కార్యకర్తలకు తాను అండగా ఉంటానని రేగా భరోసా ఇచ్చారు. వారితో పాటు వారి కుటుంబాలను కాపాడే బాధ్యత నాదే అన్నారు. ఎవరూ అధైర్యపడొద్దని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోశం నరసింహారావు, అడపా అప్పారావు, కుర్రి నాగేశ్వరరావు, వి. ప్రభాకర్ రావు, వాసు బాబు, ముద్దంగుల కృష్ణ, జావిద్ తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## దుమ్ముతో ఇబ్బందులు



**అశ్వారావుపేట, మహా :** అశ్వారావుపేట మండల కేంద్రంలోని ప్రధాన రహదారులు దుమ్ము ధూళితో కప్పుకుపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం జనసేన పార్టీ నాయకులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి వాటర్ ట్యాంకర్లతో రహదారులను తడిపి దుమ్ము నియంత్రణ చర్యలు చేపట్టారు. అశ్వారావుపేటలో సెంట్రల్ లైటింగ్, రహదారి విస్తరణ పనులు సుదీర్ఘకాలంగా నిలిచిపోవడంతో రహదారులు దారుణ స్థితికి చేరుకున్నాయని స్థానికులు తెలిపారు. అభివృద్ధి పేరుతో ప్రారంభించిన పనులు రెండు సంవత్సరాలు గడిచినా పూర్తి కాకపోవడం వల్ల వాహనాల రాకపోకలతో రోడ్లపై దుమ్ము ఎగసిపడుతూ కాలుష్యం పెరిగిపోతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని జనసేన పార్టీ నాయకులు స్వచ్ఛందంగా రోడ్లను వాటరింగ్ చేయడం ప్రారంభించారు. ఇది పెద్ద పరిష్కారం కాకపోయినా, ప్రజల కోసం మా వంతు సహాయం చేశాం. కనీసం కొంత ఉపశమనం కలిగించాలని మా ఉద్దేశం అని జనసేన నాయకులు తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రోడ్లపై నిరంతరం వాటరింగ్ చేయడం, నిలిచిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేయడం ప్రభుత్వ బాధ్యత అని, ఈ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## ప్రజల శ్రేయస్సు, రైతుల అభ్యున్నతికి ప్రత్యేక పూజలు



**అశ్వారావుపేట, నవంబర్ 2, మహా :** మండలంలోని వినాయకపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన జనసేన పార్టీ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, ప్రజల శ్రేయస్సు, రైతుల అభ్యున్నతి, పంటల సాఫల్యార్థం కోసం అమ్మవారి ఆశీర్వాదం కోరారు. ఆలయ అర్చకులు పూజా కార్యక్రమాలను నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. తరువాత గ్రామస్తులతో మాట్లాడుతూ చిర్రి బాలరాజు, ప్రజల ఆశీర్వాదం నాకు ప్రేరణ. ప్రతి రైతు సంతోషంగా ఉండే సమాజం కోసం కృషి చేస్తాను అని తెలిపారు. గ్రామ ప్రజలు, భక్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి సత్కరించారు.మూడున్నరేళ్ల ఎమ్మెల్యేనీ మూడు దశబ్దాల తర్వాత కూడా మరువ లేదు.

## మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ



**సత్తుపల్లి, మహా:** కేవలం మూడున్నర ఏళ్ళ ఎమ్మెల్యేగా సేవలందించిన వంగవీటి మోహనరంగా మరణించి మూడు దశాబ్దాలు అయిన ఆయన పేరు అజరామరంగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని ఆయన తనయుడు విజయవాడ మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ అన్నారు. ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన వంగవీటి మోహనరంగా 7 అడుగుల కాంస్య విగ్రహాన్ని ముఖ్య అతిథిగా హాజరైన వంగవీటి రాధాకృష్ణ తన చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలో సుమారు 400 ద్విచక్ర వాహనాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపు శక్తి ఏకం అయితే ప్రపంచంలో మనమే శాసించే స్థాయికి ఎదుగుతాం. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్ మాట్లాడుతూ రాజ్యాధికారమే లక్ష్యంగా కాపులు పోరాడాలన్నారు. జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావు మాట్లాడుతూ కాపులంతా ఒకే తాటిపై ఐక్యంగా ముందుకు నడవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి జల్లిపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు రంగారావు పాల్గొన్నారు.

## టూ టౌన్ బిజెపి కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శిగా జ్యోతుల

**ఖమ్మం సిటీ, మహా:** భారతీయ జనతా పార్టీ ఖమ్మం టూ టౌన్ కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శిగా జ్యోతుల యుగంధర్ నాయుడు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం టూ టౌన్ అధ్యక్షులు ధనియాకుల వెంకటనారాయణ యాదవ్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. తరువాత జ్యోతుల యుగంధర్ నాయుడు మాట్లాడుతూ, బిజెపి సిద్ధాంతాలు, ఆదర్శాలకు కట్టుబడి నీతి, నిజాయితీ, నిబద్ధతతో పని చేస్తానన్నారు.

## కాంగ్రెస్ దుశ్చర్యపై బీఆర్ఎస్ ఆగ్రహం

**దమ్మపేట, మహా:** మణుగూరులోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ నేతలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ శ్రేణులు దమ్మపేట మండలం మందలపల్లి ఎక్స్ రోడ్ వద్ద ఆగ్రహ నిరసనలు చేపట్టారు. కార్యాలయంపై దాడి చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని బీఆర్ఎస్ నాయకులు ధ్వజమెత్తారు.దాడికి పాల్పడిన వారిపై పోలీసులు తక్షణం కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షులు దొడ్డా రమేష్ మాట్లాడుతూ..“మన పార్టీకార్యాలయంపై దాడి చేయడం బీఆర్ఎస్ శ్రేణుల మనోధైర్యం దెబ్బతీయలేదని. ప్రజల ప్రేమతో, నాయకుల ఆశీర్వాదంతో మరింత శక్తిగా ముందుకు సాగుతాం. ఈ ఘటన వెనక ఉన్న వారిని పోలీసులు వెంటనే బహిర్గతం చేయాలి” అని హెచ్చరించారు.



## సామినేని కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు

**చింతకాని,మహా:** చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో ఇటీవల సీపీఎం నాయకుడు, మాజీ సర్పంచ్ సామినేని రామారావు హత్య ఘటనపై బీజేపీ నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు గారు ఆదివారం సామినేని రామారావు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామారావు హత్య అత్యంత క్రూరమైనదిగా ఉంది. నిందితులను వెంటనే అరెస్ట్ చేసి చట్టప్రకారం కఠిన శిక్ష విధించాలి అని డిమాండ్ చేశారు. రామారావు కుటుంబం ధైర్యం కోల్పోకుండా ఉండాలని సూచిస్తూ, వారి పక్షాన బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొండా గోపి, బూత్ అధ్యక్షుడు బొర్రా శ్రీను, జిల్లా కార్యదర్శి రావిశెట్టి నాగేశ్వరరావు, మధిర కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, నేతలు మందడపు సుబ్బారావు, నెల్లూరి బెనర్జీ, గోదా మంగయ్య, ఇమ్మడి సత్యనారాయణ, బక్క సత్తిమూర్తి, చింతాల కృష్ణ, మద్దినేని వెంకటేశ్వర్లు, అనగాని రామారావు, చెన్నూరి నాగచారి, కొండ ఎంకన్న, ఎల్లయ్య, సిద్ధార్థ, రావులపల్లి కృష్ణ పాల్గొన్నారు.

## దాడిని ఖండించిన సారపాక బిఆర్ఎస్ శ్రేణులు

**బూర్గంపహాడ్ మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి చేసి ఫర్నిచర్ తగులబెట్టి పార్టీ శ్రేణులపై దాడి చేసి పార్టీ కార్యాలయాన్ని ఆక్రమించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సారపాక పట్టణ అధ్యక్షులు కొనకంచి శ్రీను అన్నారు.ఈ సందర్భంగా సారపాక ప్రధాన కూడలి నందు బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి,పట్టణ అధ్యక్షులు కొనకంచి శ్రీను ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సరికాదని,పది ఏళ్ల పాలన లో బిఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి నేర్చుకోవాలని తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా జగన్



నేలకొండపల్లి, మహా: తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా నేలకొండపల్లి మండలం లోని ఆరెగూడెం గ్రామానికి చెందిన వడ్డె జగన్మోహన్రావు ను నియమించారు. ఈమేరకు ఆదివారం రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రపుల్లా రామిరెడ్డి నియామకపు పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన తన పై నమ్మకంతో జేఏసీ లో చోటు కల్పించిన కమిటి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల సమస్యల సాధన లో శక్తి వంచన లేకుండా పని చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో ఉద్యమం ను బలోపేతం చేస్తానని అన్నారు. అదే విధంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో, జేఏసీ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతు ఇచ్చినందున్నప్రచారం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా ప్రతినిధులు మాదాసు శ్రీనివాసరావు, వడ్డెబోయిన బాబు, మేకల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి హేయమైన చర్య



టేకులపల్లి - మహా: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని మణుగూరు కేంద్రం లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంను కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీ ఆఫీసు ను ధ్వంసం చేయడం హేమమైన చర్యయని టేకులపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొమ్మెర వరప్రసాద్ ఖండించారు. టేకులపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆదివారం ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు లేని సమయాన అదునుగా చూసుకొని ప్రజాపాలన అని చెప్పుకునే కాంగ్రెస్ రౌడీ నాయకులు అరాచకాలు కి పాల్పడటం సిగ్గుచేటాని, జిల్లాలో పలు సమస్యలు పైన గలమెత్తి ప్రశ్నిస్తుంటే అభివృద్ధి చేయలేక దౌర్జన్యలకు పాల్పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ఏమ్మెల్యే లు ఉన్నా నిధులు తీసుకురాక అభివృద్ధి చేయక ప్రశ్నిస్తే దాడులకు పాల్పడటం మేనా ప్రజాపాలన అని, భవిష్యత్తు లో తగిన మూల్యం చెల్లించక తప్పదని, దీనిని ఖండించిన బీఆర్ఎస్ నాయకులను అధికార బలంతో అరెస్ట్ లు చేయడం సిగ్గుచేటని, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేసిన వారిని తక్షణమే చర్యలు తీసుకొని అరెస్ట్ చేయాలనీ బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు డిమాండ్ చేశారు.టేకులపల్లి బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు బానోత్ రామా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు జాలాది అప్పారావు, భూక్యాలాలు నాయక్, ఆమెడ రేణుక, ఆంగోతు లక్ష్మి, నానబాల బిక్షం, జర్పుల రాజు, కొండ బత్తుల శ్యాం, కొత్త చిట్టి రాజు, సందీప్, బి రాంబాబు పాల్గొన్నారు.

# ఘనంగా సమాధుల పండుగ



టేకులపల్లి - మహా: టేకులపల్లి మండలం సులానగర్ గ్రామంలోని ఆర్.సి.యం చర్చ్ ప్రభు విశ్వాస పాత్రులు మరణించిన కుటుంబ సభ్యుల సమాధుల దగ్గర దీపాలు వెలిగించి ఘనంగా సమాధుల పండుగను జరుపుకున్నారు సి ఎస్ ఏ ఫాదర్ మనోహర్ ఆర్సిఎం చర్చ్ ఫాదర్ ఆర్గయ్య ఈ కార్యక్రమంలో కాలే ప్రసాద్ రావు కాలే భాస్కరరావు అంతోటి రాకేష్ రాము కాలే అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

# సామినేని మృతిపై విచారణ జరగాలి




ఖమ్మం సిటీ, మహా: సామినేని రామారావు హత్యపై నిష్పక్షపాతమైన, న్యాయమైన విచారణ జరగాలని సిపిఎం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావులు డిమాండ్ చేశారు. ఆదివారం సుందరయ్య భవనంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతీ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు.పాతర్లపాడు గ్రామంలో సిపిఎం ప్రభావం పెరగడాన్ని తట్టుకోలేక, రానున్న సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ ఓడిపోవాలనే ఉద్దేశంతో రాజకీయ దురుద్దేశ్యంతో రామారావును హత్య చేశారని వారు ఆరోపించారు. "పల్లెల్లో సుపారీ మర్డర్లు చేయించే సంస్కృతికి ఇది నాంది పలికింది. ప్రజాస్వామ్య విలువలకు ఇది మచ్చ" అని నాయకులు వ్యాఖ్యానించారు. హత్యకు పాల్పడిన వారిని పోలీసులు వెంటనే అరెస్ట్ చేయాలని, బాధిత కుటుంబానికి న్యాయం జరగాలని సిపిఎం డిమాండ్ చేసింది. విచారణలో రాజకీయ ఒత్తిళ్లు సరికాదని, పోలీసులు పక్షపాతంగా వ్యవహరిస్తున్నట్టుగా కనిపిస్తోందని వారు విమర్శించారు. బాధిత కుటుంబాన్ని వేధించడం కంటే నిందితులపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ నీచ సంస్కృతి బట్టబయలు




హైద్రాబాద్, మహా: మణుగూరు ఘటన ద్వారా కాంగ్రెస్ పార్టీ మళ్లీ గుండా రాజకీయాలను ను గుర్తుచేసిందని, తెలంగాణ రాజకీయాలను ఇరవై ఏళ్ళు వెనక్కి నెట్టిందని బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్సీ తాతా మధు మండిపడ్డారు. మణుగూరు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడులు తీవ్ర రాజకీయ ఉద్రిక్తతకు దారి తీసాయి. ఈ ఘటనపై ఆదివారం హైదరాబాద్ తెలంగాణ భవన్లో విలేకరుల సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. మణుగూరు బీఆర్ఎస్ కార్యాలయం రేగా కాంతారావు స్వంత ప్రాపర్టీ. ఆయన సొంత డబ్బుతో నిర్మించుకున్న ఆ భవనాన్ని సగభాగం పార్టీ ఆఫీసుగా మార్చారు. అలాంటి వ్యక్తిగత ఆస్తిపై దాడి చేయడం కాంగ్రెస్ దుర్మార్గానికి నిదర్శనం, అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఫర్నీచర్ తగులబెట్టడం, కార్యకర్తలను విచక్షణారహితంగా కొట్టడం వంటి చర్యలు ప్రజాస్వామ్యానికి మచ్చ అని పేర్కొన్నారు. మణుగూరు పోలీసులు ఫర్నీచర్ కాలిపోతుంటే చూస్తూ వుండిపోయారు. పోలీసులు కాంగ్రెస్ పార్టీకి ఊడిగం చేస్తున్నారా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో సిరిసిల్ల, సిద్దిపేట, భువనగిరి ప్రాంతాల్లో కూడా బీఆర్ఎస్ కార్యాలయాలపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడులు జరిపారని, ఇది గాంధీ భవన్ సంస్కృతికి ప్రతీక అని ఎమ్మెల్సీ తాతా మధు విమర్శించారు. "రేగా కాంతారావు డీఎంఎఫ్టీ నిధుల దుర్వినియోగంపై ప్రశ్నించారని, అందుకే ఆయన ఆఫీసుపై దాడులు జరిగాయి. రాష్ట్రంలో పోలీసులు ఉన్నారా? లేక కాంగ్రెస్ గూండాలు మాత్రమే పాలన సాగిస్తున్నారా?" అని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నేతలు హింసను రాజకీయ ఆయుధంగా మార్చుకున్నారని, ప్రజాస్వామ్య పద్ధతులను తుంచిపారేస్తున్నారని నేతలు ఆరోపించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు కాంగ్రెస్ కార్యకర్తలకు నేర్పుతున్నది ఇదేనా? శాంతియుత ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ అలజడి సృష్టిస్తోంది అని వారు వ్యాఖ్యానించారు. తాతా మధు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీ. ఎన్ని దాడులు చేసినా భయపడదు. అధికారంలోకి వచ్చాక ఈ దాడులకూ, నష్టాలకూ వడ్డీతో సహ ప్రతిఫలం ఇస్తాం అని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా నేతలు దిండిగాల రాజేందర్, బెల్లం వేణు, ఎం.రాజాగౌడ్, మల్లెల రవిచంద్ర పాల్గొన్నారు.

# సామినేని రామారావు హత్య రాజకీయమే

చింతకాని, మహా: పాతర్లపాడు గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకుడు సామినేని రామారావు హత్య రాజకీయ కారణాలతోనే జరిగిందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆరోపించారు. ఆదివారం చింతకాని సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ, "రామారావు హత్య పూర్తిగా రాజకీయ హత్య. ఆయనను కాంగ్రెస్కు చెందిన గుండాలు చంపారు. అయినా పోలీసులు నిజమైన నిందితులను విచారించకుండా, రామారావు కుటుంబాన్ని వేధిస్తున్నారు" అని తీవ్ర స్థాయిలో విమర్శించారు. రామారావు భార్య స్వరాజ్యం స్వయంగా హత్య జరిగిన సమయంలో చూసిన వారిని పేర్లతో పేర్కొంటూ పోలీసులకు ఫిర్యాదు చేసినా, ఇప్పటికీ నిందితులను అరెస్టు చేయలేదని ఆయన అన్నారు. "డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అండ ఉందని హంతకులే ప్రచారం చేసుకుంటున్నారు. సిపిఎం అలా అంటుందేమీ లేదు" అని నున్నా నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

# విద్య, ఉపాధ్యాయ సమస్యల పట్ల స్పందించాలి




కారేపల్లి, మహా: రాష్ట్ర ప్రభుత్వం విద్య ఉపాధ్యాయ సమస్యల పట్ల తక్షణమే స్పందించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ డిమాండ్ చేశారు ఆదివారం సింగరేణి మండల యూటీఎఫ్ మహాసభ 12వ మహాసభ ఖమ్మం లో జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన షేక్ రంజాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ,ఉపాధ్యాయులకు సంబంధించిన పిఆర్సీ కమిటీ వేసిందని, ఆ రిపోర్టును వెంటనే ప్రకటించి అమలు చేయాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ఊరించటం తప్ప చేతలలో చూపడం లేదన్నారు. పెండింగ్ లో ఉన్న ఐదు విడతల కరువు భత్యం(డిఏ) ఉందని దానిని ప్రకటించకుండా తాత్సర్యం చేస్తున్నారన్నారు. దీర్ఘకాలికంగా పెండింగులో ఉన్న పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పెన్షనరీ బెనిఫిట్స్ బిల్లులు, ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ జిపిఎఫ్ లోన్స్, పార్ట్ ఫైనల్స్, బిల్లులు, టీఎస్జిఎల్ఐ, సరెండర్ బిల్లులు ,మెడికల్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పర్యవేక్షణాధికారి పోస్టులైన డీఈవో, డిప్యూటీ డిఇఒ ,ఎంఈఓ పోస్టులను వెంటనే మంజూరు చేసి ఖాళీలను భర్తీచేయాలని కోరారు.

# చెరుకు తోట దగ్ధం

నేలకొండపల్లి, నవంబర్ 2 మహా : ప్రమాదవశాత్తు చెరకు తోట దగ్ధమైంది. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని సుర్దేపల్లి గ్రామానికి చెందిన గడుపూడి కృష్ణమూర్తి అనే రైతుకు చెందిన చెరుకు తోట దాదావు ఎకరం మంటలకు అహుతైంది. ఆదివారం మరో రైతు తన పొలం లో వరి కొయ కాలు కాలబెడుతుండగా...ప్రమాదవశాత్తు మంటలు పక్కనే ఉన్న చెరుకు తోటకు అంటుకున్నాయి. పక్కనే ఉన్న చెరకు తోట లకు మంటలు వ్యాపించకుండా స్థానిక రైతులు మంటలను ఆర్పేందుకు తైవాన్ పంపుల ద్వారా నీటిని కొడుతూ మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. సమాచారం అందుకున్న ఫైరింజన్ ఘటనా స్థలం కు చేరుకుని మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. సదరు రైతు కు దాదాపు రూ.1 లక్ష వరకు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు తెలిపారు. బాధిత " రైతు ను ప్రభుత్వం మరియు షుగర్ ప్యాక్టరీ యాజమాన్యం ఆదుకోవాలని పరువు రైతులు పేర్కొంటున్నారు.

# జర్నలిస్ట్ వృత్తికి చెడ్డపేరు తెచ్చేవారిని సహించేది లేదు

ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మండల అధ్యక్షులు సత్యనారాయణ. తిరుమలాయపాలెం,మహా: స్వప్రయో జనాల కొరకు ప్రయత్నిస్తూ వ్యక్తిగతంగా కొందరిని టార్గెట్ చేసి బ్లాక్ మెయిల్ పాల్పడుతూ జర్నలిస్టు వృత్తి కి చెడ్డపేరు తెచ్చే విధంగా పాల్పడే వారిని సహించేది లేదని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా తిరుమలాయపాలెం ప్రెస్ క్లబ్ చైర్మన్ పసలాది సత్యనారాయణ తెలిపారు. తిరుమలాయపాలెంలో ఆదివారం ప్రెస్ క్లబ్ కమిటీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ విలేకరులు నిస్వార్థంగా నిబద్ధతతో ప్రజా సమస్యల పరిష్కారానికి వార్తల ద్వారా కృషి చేయాలని కోరారు. పరిశోధనాత్మక కథనాలు సమస్య ఆత్మక కథనాలు మానవీయ కథనాలు రాసి విలేకరులు మంచి పేరు తెచ్చుకోవచ్చని ఆయన వివరించారు. విలేఖరి వృత్తి అనేది ఆర్థిక సంపాదనతో కూడుకున్నది కాదని ఇతర వృత్తుల్లో పనిచేసుకునే వారు కూడా జర్నలిస్ట్ గా కొనసాగడం తప్పేమీ కాదని ఆయన వివరించారు.

# బిడ్డలను ప్రజాసేవ కు అంకిత మిచ్చిన జమిలి ఆదర్శవంతురాలు

కారేపల్లి, మహా: బిడ్డలను ప్రజా సేవకు అంకితమిచ్చిన మూడ్ జమిలి ఆదర్శవంతురాలని భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ అన్నారు. ఇటీవల తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ తల్లి జమిలి అనారోగ్యంతో మృతి చెందారు. జమిలి కుటుంబాన్ని ప్రజా సంఘాల నేతలు ఆదివారం పరామర్శించారు. జమిలి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బి వెంకట్ మాట్లాడుతూ వ్యవసాయ కూలీ జీవనాధారంగా ఉంటూనే పిల్లలను ప్రజాసేవకు అంకితం చేయడం ఎంతో ఉన్నతమైనది అని అన్నారు. పెద్ద కుమారుడు మూడ్ శోభన్ విద్యార్థి ఉద్యమం నుండి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకుడిగా ఎదిగాడన్నారు. తల్లి జమిలి ఆమె కుటుంబం ఇచ్చిన తోడ్పాటుతోనే శోభన్ రాష్ట్ర రైతు సంఘం బాధ్యతల లో ఉన్నారని తెలిపారు. జమిలి లాంటి తల్లుల తోడ్పాటును ప్రజలు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు.